


20 సూత్రాలను పటిష్టంగా అమలు చేయాలి

ప్రజాశక్తి - కడప : వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా జిల్లాలో 20 సూత్రాల కార్యక్రమాలను అత్యంత పటిష్టంగా నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు ఎమ్మెల్యేలు నంద్యాల వరదరాజులరెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, సి. ఆదినారాయణరెడ్డిలతో కలిసి జిల్లాలో 20 సూత్రాల కార్యక్రమం అమలుపై వివిధ శాఖల అధికారులతో 20 సూత్రాల కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకాలు, వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలలో జిల్లాలో జరిగిన పురోగతిపై సమీక్షించామన్నారు. వ్యవసాయ పంటలకు ఆహారం విషయంలో కాకుండా 20 సూత్రాల అమలులో నూతన విధానాలను అమలు చేయాలని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే కోరారు. కాంక్రీట్ రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని మరమ్మతులు చేపట్టాలని మైదుకూరు ఎమ్మెల్యే కోరారు.



అన్నమయ్య జిల్లాలోని ఉపాధి కూలీలకు అదనపు ఉపాధి అంతంత మాత్రమే లభించనుంది. 2024-25 ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 19 మండలాలు తీవ్రమైన కరువు బారిన పడిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం కరువు మండలాల ప్రజలను ఆదుకోవడంలో భాగంగా ఉపాధి హామీ పనుల సంఖ్యను 100 రోజుల నుంచి 150 రోజులకు పెంచాలని కోరుతూ కేంద్రాన్ని సంప్రదించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలించిన కేంద్రం 50 రోజుల అదనపు పనిదినాలను కల్పించేందుకు తాజాగా అనుమతించింది. జిల్లాలో 100 రోజులు పనిదినాలను పూర్తి చేసిన 9,647 మందిలో 5,067 కార్మికులకు అదనపు 50 రోజుల ఉపాధి పనుల కల్పనకు పరిమితం కావడం విస్మయాన్ని కలిగిస్తోంది.

అదనపు 'ఉపాధి' అరకొరే!

- అన్నమయ్య జిల్లాలో 5,067 మందికే!
-50 రోజులపాటు అదనపు ఉపాధి
-19 కరువు మండలాల కూలీలకు లబ్ధి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

అన్నమయ్య జిల్లాలో 2.50 లక్షల జాబ్‌కార్డుదారులు, 4.19 లక్షల మంది ఉపాధి కూలీలున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 75 లక్షల ఉపాధి హామీ పనిదినాలను కల్పించారు. ఉమ్మడి కడప జిల్లాకు చెందిన 15 మండలాల పరిధిలో 1,37,140 లక్షల జాబ్‌కార్డుదారులు ఉన్నారు. 1,23,612 లక్షల మంది ఉపాధి పనులకు హాజరవుతున్నారు. జిల్లాలో రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు, మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి నియోజకవర్గాలు ఉన్నాయి. ఆయా అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బి.కొత్తకోట, చిన్నమండెం, గాలివీడు, గుర్రంకొండ, కలకడ, కలికిరి, కురబ లకోట, లక్కిరెడ్డిపల్లి, నిమ్మనపల్లి, పెద్దతిప్ప సముద్రం, పీలేరు, రామాపురం, రాయచోటి, సంబేపల్లి, సుండుపల్లి, తంబళ్లపల్లి, వాల్మీకిపురం, వీరబల్లి మండలాలు తీవ్రమైన కరువు బారిన పడిన సంగతి తెలిసిందే. కరువు పీడిన ప్రజానీకాన్ని ఆదుకోవాలని కోరుతూ రైతు సంఘాలు, రాజకీయ పార్టీల నుంచి వినతులు వెల్లువెత్తిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభు త్వం ఉపశమన చర్యలకు దిగింది. కేంద్రాన్ని పలుమార్లు సంప్రదించడంతో 50 రోజుల అదనపు పనిదినాలకు ఆర్థిక సంవత్సరం ముగింపు ముంగిట ఆలస్యంగా ఆమోదం తెలపడం గమనార్హం.

5,067 మందికే..

జిల్లాలో రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు, మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి నియోజకవర్గాల పరిధిలో 9,467 మంది కూలీలు 100 రోజుల పనిదినాలను పూర్తి చేసుకున్నారు. వీరిలో కరువు బారిన పడిన 19 మండలాల్లో 5,607 మంది మాత్రమే 100 రోజుల పనిదినాలను పూర్తి చేసుకున్నారు. కేంద్ర నిబంధనల మేరకు 5,607 మందికి మాత్రమే అదనంగా 50 రోజుల ఉపాధి పనులు కల్పించనుంది. జిల్లాలోని కరువు మండ లాల ఉపాధి పనుల సగటును పరిశీలిస్తే గరిష్ఠంగా 53 శాతానికి దాటిన సందర్భాలు లేకపోవడం గమనార్హం. జిల్లా వ్యాప్తంగా దట్టంగా అలుముకున్న కరువు మేఘాల నేపథ్యంలో సాంకేతికంగా ఎంపిక 19 కరువు మండ లాలకే అదనపు ఉపాధి పనులకు పరిమితం కావడంపై ఆందోళన నెలకొంది.

50 కాదు..42 రోజులే!

2024-25 ఆర్థిక సంవత్సరం చివరి మాసమైన మార్చి నాటికి 43 రోజులే మిగిలి ఉన్నాయి. 50 రోజుల పనిదినాల కల్పన పేరుతో 42 రోజులకే మిగిలి ఉండడంపై సందేహం నెలకొంది. 19 కరువు మండలాల పరిధిలోని 5,067 మంది 100 రోజులు ఉపాధి పనులు పూర్తి చేసుకున్న కూలీల్లో అదనపు పనిదినాల కల్పనలో భాగ మైన మొదటి రోజైన 2,401 మంది ఉపాధి కూలీ పనులకు హాజరై నట్లు ఉపాధి హామీ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటరత్నం పేర్కొనడం గమనార్హం.




రామాపురం, రాజంపేట మండలాల్లో చేపడుతున్న ఉపాధి పనులు (ఫైల్‌ఫోటో)



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్

జిఒ 2ను వెంటనే రద్దు చేయాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

జిఒ 2 విడుదల చేయడం దుర్మార్గమైన ఆలోచన అని, దీన్ని వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ప్రొద్దుటూరు పశు వైద్య కళాశాల వర్కర్లు ఆప్కాస్ కొనసాగించాలని, రూ.26వేల వేతనాలు ఇవ్వాలని మంగళవారం ర్యాలీ నిర్వహించారు. భగత్ సింగ్ కాలనీ నుంచి తహ శీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మనో హర్ మాట్లాడుతూ ఆప్కాస్‌ను రద్దు చేయాలని జిఒ 2 కార్మిక వ్యతిరేకమైన విధానమన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలం భించి ఇంటిదారి పట్టిందన్నారు. కార్మికుల న్యాయ మైన కోర్కెలను, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వా లని, కాంట్రాక్టు వ్యవస్థ తీసుకురాకుండా ఆప్కాసును యధావిధిగా కొనసాగించాలన్నారు. ఆప్కాస్ కార్మికులకు హామీ ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టాలనే తదితర డిమాండ్ల సాధనకు ఆందోళన చేయాల్సి వచ్చిందన్నారు. ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి విజయ్‌కుమార్, పశు వైద్య కళాశాల యూనియన్ నాయ కులు ఆర్‌వి సుబ్బారావు, డివి రమణ వి.చిన్న ఓబులేసు, కెఎం కుమార్, గోపాల్, దస్తగిరి, రమా దేవి, సుజాత, సుస్మిత.. వీరికి మద్దతుగా యుటిఎఫ్ నాయకులు రవీంద్ర, జెవివి డాక్టర్ సురేష్, మున్సి పల్ యూనియన్ కార్యదర్శి సాల్మన్, అధ్యక్షులు చంటి, ఎలక్ట్రిసిటీ యూనియన్ నాయ కుడు బాల సుబ్బయ్య, డివైఎఫ్ఐ కార్యదర్శి విశ్వనాథ, మహిళా సంఘం నాయకులు రాములమ్మ, ఆటో యూనియన్ కార్యదర్శి శేఖర్, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను నెరవేర్చాలి

- కలెక్టరేట్ ఎదుట 'థాలీ భజావో'లో డిసిసి అధ్యక్షులు

ప్రజాశక్తి - కడప

కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ లన్నీ నెరవేర్చాలని డిసిసి అధ్య క్షులు విజయ జ్యోతి డిమాండ్ చేశారు. మంగళవారం పిసిసి అధ్యక్షులు షర్మిల ఆదేశాల మేరకు కలెక్టరేట్ ఎదుట థాలీ భజావో కార్యక్రమం నిర్వహి ంచారు. ప్లేట్లు - స్పూన్లతో పెద్ద శబ్దం చేస్తూ మొద్దు నిద్రలో ఉన్న కూటమి ప్రభుత్వాన్ని నిద్రలేపే ప్రయత్నాన్ని కాంగ్రెస్ నాయకులతో , కార్యకర్తలతో పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా విజయ జ్యోతి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికి 8 నెలలు, 6 రోజులు అయ్యాయని, ఇప్పటివరకు సంక్షేమ పెన్షన్లు, ఉచిత గ్యాస్ తప్ప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, పథకాలను అమలు చేయలేదన్నారు. కమిటీలతో, ప్రణాళికలతో కాలయాపన చేస్తున్నారన్నారని వాపోయారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా మూలన పెట్టారని విమర్శించారు. యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15000, ఇంట్లో ఎంత మంది పిల్లలు చదివితే అంతమందికి రూ.15000 ఇస్తామని చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం, ప్రతి మహిళకు నెలకు రూ.1500 ం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పారు కానీ ఆచర ణలో మాత్రం శూన్యమన్నారు. నమ్మి ఓట్లు వేసిన వారిని మోసం చేయడం నమ్మక ద్రోహమే అన్నారు. కూటమినేతలు సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని లేకపోతే ప్రజా ఆందోళన తప్ప దని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర అధ్య క్షులు అఫ్జల్‌ఖాన్, కడప అసెంబ్లీ కో-ఆర్డినేటర్ బండి జకరయ్య, పిసిసి ప్రధాన కార్యదర్శి అలీ ఖాన్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి సుమంత్ కుమార్, సిద్ధిఖ్ పాల్గొన్నారు. **వేంపల్లె :** కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు రోజు రోజుకూ అధ్వానంగా మారుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడినట్లు తయారైందని చెప్పారు. జగన్ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తే చంద్రబాబు కైలాసం చూపి స్తున్నారని ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి బాదుడు కార్యక్రమాన్ని విరమించు కోవాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



పేట్లు, స్పూన్లతో శబ్దం చేస్తూ నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పదవ తరగతి విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి - కడప అర్బన్

చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వైఎస్ఆర్ కాలనీలో నివసిస్తున్న పి.సుచిత్ర (15) అనే విద్యార్థిని మంగళవారం ఉదయం ఆత్మహత్య చేసుకుంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉదయం 7-8 గంటల మధ్య సీలింగ్ ఫ్యాన్‌కు చీర తగిలించి ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె కడప నగరంలోని మున్సిపల్ హైస్కూల్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతుంది. స్కూల్‌కు వెళ్లడానికి ఇష్టం లేక చనిపోయి ఉండవచ్చు అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విచారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. బాలిక తల్లి పిచ్చేళ్ళ ప్రభావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిన్నచౌకు పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.



సుచిత్ర (ఫైల్ ఫొటో)

గండికోటకు ప్రపంచ స్థాయి గుర్తింపు తెస్తాం

- రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్‌జైన్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్ : గండికోటకు ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకొస్తామని రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్‌జైన్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డితో కలిసి గండికోట పర్యాటక కేంద్రాన్ని సందర్శించారు. ముందుగా గండికోట పర్యాటక అభివృద్ధి ప్రణాళికలో భాగంగా అక్కడ చేపట్టాల్సిన నిర్మాణాలపై కలెక్టర్, సంబంధిత అధికారులతో చర్చించారు. పర్యాటక అభివృద్ధి ప్రణాళికలో భాగంగా మొదటగా ఒబెరాయ్ స్టార్ హోటల్ నిర్మించే ప్రాంతాన్ని, గండికోట రిజర్వాయర్ బ్యాక్ వాటర్, గార్జ్, గార్జ్ వ్యూ పాయింట్, సన్ సెట్ పాయింట్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ప్రపంచ స్థాయిలో ప్రఖ్యాత పర్యాటక కేంద్రంగా ప్రాచుర్యంలోకి తీసుకు రావడా ఃనికి ఇక్కడ వనరులు సమృద్ధిగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ రెడ్డి, జమ్మలమడుగు ఆర్‌డిఒ సాయిశ్రీ, తహశీల్దార్ శ్రీనివాసులురెడ్డి, టూరిజం అధికారి సురేష్ కుమార్ పాల్గొన్నారు.


సమాజంపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె: పిల్లలు సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలని యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్‌స్పెక్టర్ హైదర్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్, బాలలకు సంబంధించిన చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆడపిల్లలు మంచి, చెడుల గురించి తెలుసుకోవాలన్నారు. చెడుకు దూరంగా ఉంటే జీవితంలో అనుకున్నది సాధించవచ్చన్నారు. అలాగే పిల్లలు అందరూ మంచి స్పర్శ, చెడు స్పర్శ పట్ల అవగాహన కలిగి ఉన్నట్లయితే తమను తాము రక్షించుకోగలరని చెప్పారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్స్ జి. మహేష్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు ఉన్నటువంటి పిల్లలకు ప్రత్యేకంగా బాలల న్యాయ చట్టం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణి, ఉపాధ్యాయులు, పోలీస్ కానిస్టేబుల్ జి.రాజేష్ పాల్గొన్నారు.

గవర్నర్ ప్రత్యేక కార్యదర్శిని కలిసిన నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప స్టేట్ గెస్ట్ హౌస్‌కి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి హరి జవహర్ లాల్‌ను ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ ఐ.శివానాయక్, జిల్లా అధ్యక్షులు జగన్ రాథోడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేసి, బంజారా కండువాతో సత్కరిం చారు. జిల్లాలోని బంజారాల స్థితి గతులు, అభివృద్ధి, వారి సమస్య లపై ప్రత్యేకంగా ఆరా తీశారు. బంజారాలు ఉన్నత చదువులు చదువుకుని అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని సూచించారు.



హరి జవహర్‌లాల్‌ను సన్మానిస్తున్న నాయకులు



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డివిజన్ కన్వీనర్ వసుప్రద

8న ఎల్ఐసి శ్రామిక మహిళా జాతీయ సదస్సు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎల్ఐసి శ్రామిక మహిళా జాతీయ సదస్సు మార్చి 8న లక్నోలో నిర్వహించనున్నారని శ్రామిక మహిళా కడప డివిజన్ కన్వీనర్ పి.వసుప్రద తెలిపారు. మంగళవారం శ్రామిక మహిళా జాతీయ సదస్సు పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ ఆర్థిక రంగంలో మారిన పరిస్థితుల్లో బీమా రంగం ఎదుర్కొం టున్న సమ స్యలను జాతీయ సదస్సు చర్చిస్తుందన్నారు. సంస్కరణలు అమలైన 25 సంవత్సరాల కాలంలో ప్రభుత్వాల విధానాలు శ్రామిక మహిళల జీవితాల్లో గొప్పగా మార్పు తేలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ నేతలు రఘు నాథరెడ్డి, అవధానంన శ్రీనివాస్, అమీనా పర్వీన్, పారి జాతమ్మ, లీలా లక్ష్మి, పద్మజాలత పాల్గొన్నారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో ఎమ్‌డి

'కెఎస్ఆర్ఎం'లో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి - కడప అర్బన్ : కెస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం మెగా ప్రాంగణం ఎంపికలు నిర్వహించనున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్రఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాంగణ నియామకాల్లో 80 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఇందులో 52 మంది సివిల్, 13 మంది మెకానికల్, 15 ట్రిపుల్ ఇ విద్యార్థులు ఉన్నారని చెప్పారు. ఎంపికైనవారికి ట్రైనింగ్ కాలంలో సంవత్సరానికి రూ.2.3 లక్షలు, ట్రైనింగ్ పూర్తయిన వారికి రూ.5 లక్షలు వేతనం ఉంటుందన్నారు. తమ విద్యార్థులు వృత్తి నైపుణ్యాలను, ప్రతిభ పాటవాలను ఉపయోగించుకుని ఈ ప్రాంగణ ఎంపికల్లో విజయం సాధించడం అభినందనీయం అన్నారు. కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ, వైస్ చైర్మన్ కందుల మదన్‌మోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్.ఎస్.మూర్తి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.ఎన్.ప్రసాద్, డీన్‌లు, వివిధ విభాగాల అధిపతులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

సమస్యలను డిఎల్ఎస్ఎ దృష్టికి తీసుకురావాలి

ప్రజాశక్తి - కడప : ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని సీనియర్ సివిల్ జడ్జి, డిఎల్ఎస్ఎ సెక్రటరీ ఎస్ బాబా ఫక్రుద్దీన్ అన్నారు. మంగళ వారం జడ్జి కడప నగరం శంకరాపురంలోని బాలికల, బాలుర హాస్టళ్లను, మరియాపురంలోని ప్రభుత్వం బాలికల హాస్టల్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటశాలను, వసతి గదులను, డైనింగ్ హాలును, స్టోర్ రూమ్‌ను, పరిసరాలను, టాయిలెట్స్‌ను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న వసతి సదుపాయాలను, భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలు అంశాలను వివరించారు, ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చును అన్నారు. కార్యక్రమంలో కడప అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, వార్డెన్లు విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

రేపు వామపక్ష పార్టీల జిల్లా సదస్సు

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రజా వ్యతిరేక పొలిటికల్ బడ్జెట్‌కు నిరసనగా ఈనెల 20న వామపక్ష పార్టీల జిల్లా సదస్సు నిర్వహించేనున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో కడప జిల్లాలోని 'వామపక్ష పార్టీల ఉమ్మడి సమావేశం' బి.ఓబయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఐదు వామపక్ష పార్టీల జిల్లా ఉమ్మడి సమావేశం నిర్ణయాలను జి.చంద్రశేఖర్ పత్రిక విలేకరుల సమావేశంలో వివరించారు. 2025, బిజెపి ప్రభుత్వ కేంద్ర బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ నిరసిస్తూ ఉదయం 10 గంటలకు రామకృష్ణ నగర్ లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో 5 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో 'జిల్లా ఉమ్మడి సదస్సు"నిర్వహించటానికి వామపక్షాల ఉమ్మడి సమావేశం నిర్ణయించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ దేశ ప్రజల్లో 70 శాతం అణగారిన ప్రజలను విస్మరించిందని పేర్కొన్నారు. ఢిల్లీ ఎన్నికలు, బొంబాయి కార్పొరేషన్ ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని ఓట్ల కోసం, మధ్యతరగతి ప్రజలను భ్రమలకు గురి చేసి, ఓట్లను ఆకట్టుకోవడానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌గా ఉందన్నారు. వామపక్షాల సదస్సుకు అన్ని వర్గాల, ప్రజా సంఘాలు కార్యకర్తలు, నాయకులు వచ్చి హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జి.చంద్ర, సిపిఐ (ఎం.ఎల్.న్యూడెమోక్రసీ) నాయకులు డబ్ల్యు.రాము, అంకన్న, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి జె.జయవర్ధన్, ఆర్ఎస్‌పి.రాష్ట్ర కన్వీనర్ కె.సుబ్బరాయుడు, సిపిఐ (ఎం.ఎల్. లేబరేషన్) జిల్లా సమన్వయకర్త బి.ఓబయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ. రామ్మోహన్, వి.అన్వేష్ పాల్గొన్నారు.


అసంక్రమిత వ్యాధులపై జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి - అట్లూరు

అసంక్రమిత వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పులు ఎక్కువగా చేయాలని వైద్య సిబ్బందికి తెలియజేశారు. ఒపి సేవలను పరిశీలించి మరింత మెరుగ్గా చేయాలన్నారు. మందుల కొరత లేకుండా చూసుకోవాలని తెలిపారు. మహాశివరాత్రి సంద ర్భంగా లంకమల్ల క్షేత్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని సూచించారు. స్టాఫ్‌ను డిపుటేషన్ వేయాలని పేర్కొన్నారు. ఎన్‌సిడి అసంక్రమిత వ్యాధుల సర్వే కోసం, మాడపూర్ సచివాలయం పరిధిలోని చిన్నరాచు పల్లి గ్రామాలలో చేస్తున్నా సర్వేను ఆయన పరిశీలించారు. ప్రతి ఒక్కరికీ కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయాలన్నారు. సర్వే మార్చిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలు అందరూ పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చింతకొమ్మ దిన్నె : మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహిస్తున్న జాతీయ సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల సర్వేను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు రాష్ట్రీయ బాల అరోగ్య కో-ఆర్డినేటర్ డాక్టర్ రమేష్‌తో కలిసి పరిశీలించారు. మండలంలోని జె.నారాయణపురం, సి.కె. దిన్నె గ్రామంలోని ఎన్‌టిఆర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల బారిన పడడానికి అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రజలు ముందుకువచ్చి పరీక్షలు చేయించుకుని సహకరించాలని కోరారు. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోనిదాదాపు 17 మంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి షోకాజ్ నోటీసు పంపుతామన్నారు. ఆయన వెంట పర్యవేక్షకుడు రాఘవ, రాము, స్థానిక ఆరోగ్య పర్యవేక్షకులు జనార్ధన్, జయరత్నమ్మ ఉన్నారు.

ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత



కాశినాయన : చార్ట్‌ను పరిశీలిస్తున్న ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ నిత్యానందరాజు

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యాశాఖ బలోపేతమయ్యేందుకు పూర్వ ప్రాథమిక విద్య ప్రాధాన్యత వహిస్తుందని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ నిత్యాన ందరాజు అన్నారు. మంగళవారం నగరపాలక ఉన్నత పాఠశాల, జయనగర్ కాలనీలో అంగన్వాడీ వర్కర్స్‌కు 6 రోజుల శిక్షణ కార్యక్రమం జిల్లా సమగ్ర శిక్ష, ఐసిడిఎస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహి ంచారు. ఈ నిత్యానంద రాజు మాట్లాడుతూ విద్యా శాఖ, అంగన్వాడీ అనుసంధానంగా పనిచే యాలని, అప్పుడే పూర్వ ప్రాథమిక విద్య నుంచి ప్రాథమిక విద్య, మాధ్యమిక విద్య, ఉన్నత విద్య బొలోపేతం అవుతాయని తెలిపారు. కడప ఎంఇఒ దుద్దికుంట గంగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పుల్లో భాగంగా న్యూ క్లస్టర్ విధానంలో బేసిక్ ప్రైమరీ స్కూళ్లకు అంగన్వాడీలను అనుసం ధానం చేస్తూ పూర్వ ప్రాథమిక విద్య ప్రాథమిక విద్యను బలోపేతం చేసే కార్యక్రమం ప్రారంభించినట్లు పేర్కొ న్నారు. జిల్లా జ్ఞానజ్యోతి డిస్ట్రిక్ కో- ఆర్డినేటర్ కిరణ్ రథం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2,383 మంది అంగన్వాడీవర్కర్లకు శిక్షణ ఇవ్వనట్లు చెప్పారు. కార్య క్రమంలో కడప నగరంలోని 6 సెక్టార్ల సూపర్‌వైజర్లు, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

కాశినాయన : మండల కేంద్ర మైన నరసాపురంలోని ఎపి మోడల్ పాఠశాలలో అంగన్వాడీ టీచర్లకు సర్టిఫికెట్ కోర్సుపై ఎంఇఒ నిర్మల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కో- ఆర్డినేటర్ నిత్యానంద రాజు, అసిస్టెంట్ ఎఎంఒ విజయ భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 120 రోజుల సర్టిఫికెట్ కోర్సును బాల్య సంరక్షణ విద్యపై అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ద్వారా ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎపి మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ సౌజన్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ చంద్రకళ డిఆర్‌పిలు రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర ఆచారి, రవి, వసంత కుమార్, అంగ న్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే రెవెన్యూ సేవలు

ప్రజాశక్తి - వల్లూరు

గ్రామాలలో నెలకొన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు రోజూ గ్రామాలలో రెవెన్యూ సేవలను నిర్వహించాలని కడప ఆర్‌డిఒ జాన్ ఇర్విన్ తెలిపారు. మంగళవారం ఆర్‌డిఒ వల్లూరు సచివాలయంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలతో ప్రతిరోజు ఒక గ్రామంలో తహశీల్దార్ ఆధ్వర్యంలో ప్రజల రెవెన్యూ సేవలకు పరిష్కారం చేకూరుతుందన్నారు. చిన్న చిన్న భూ సమస్యలు అయితే అక్కడికక్కడే పరిష్కరించాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీవాణి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


ఎంపిడిఒ కార్యాలయానికి చేరిన చేతి పంపు సామగ్రి

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టారు. 15 సచివాలయాల పరిధిలోని 22 గ్రామ పంచాయతీల్లో 340 చేతి పంపులు అందుబాటులో ఉన్నాయి. వీటిలో 240 చేతి పంపులను ప్రజలు అధికంగా వినియోగిస్తున్నారు. వీటికి మరమ్మతుల చేపట్టేందుకు అవసరమైన సామగ్రి ఎంపిడిఒ కార్యాలయంలో అందుబాటులో ఉంచారు. వేసవిలో సమస్య ఉత్పన్నమైతే వెంటనే చర్యలు తీసుకోనున్నారు. గతంలో వేసవిలో జిల్లా వ్యాప్తంగా తాగునీటికి కటకట ఏర్పడినప్పటికీ.. మండల పరిధిలో చేతి పంపులు అధికంగా ఉండడంతో చాలా వరకు నీటి సమస్య తలె త్తకుండా బయటపడ్డారు. ఒకటి రెండు గ్రామాలు మినహా మిగిలిన అన్ని గ్రామాల్లో వేసవిలో సమస్య ఏర్పడలేదు. చియ్యపాడు గ్రామంలో అధిక నీటి సమస్య ఏర్పడడంతో పంచాయతీ ఆధ్వర్యంలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టారు. ఎంపిడిఒ కార్యాలయంలో చేతిపంపులకు సంబంధించిన సామగ్రి అందుబాటులో ఉంచడంతో నీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టే అవకాశం ఉంది.



పూల మొక్కలు నాటుతున్న కమిషనర్, టిడిపి నాయకులు

మైదుకూరు సుందరీకరణే లక్ష్యం

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు పట్టణ సుందరీకరణలో భాగంగా ప్రొద్దుటూరు రోడ్డులోని డివైడర్‌లో మంగళవారం అధికారులు, టిడిపి నాయకులు పూల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సహకారంతో మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పటికే విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం పూల మొక్కలు నాటి ఆహ్లాదకరమైన వాతావరణం పెంచనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ యాపరాల చిన్న, టిడిపి నాయకులు యాపరాల లక్ష్మీనారాయణ, బండి అమర్నాథ్, తుపాకుల రమణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి వినతిపత్రమిస్తున్న వైసిపి నాయకులు

పంట నష్టపరిహారం త్వరగా అందించాలి

ప్రజాశక్తి - ఖాజీపేట

అర్హులైన రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వడంలో సమస్య నెలకొందని, దాన్ని వెంటనే పరిష్కరించి అందేలా చర్యలు తీసుకోవాలని వైసిపి నాయకులు కోరారు. ఆ మేరకు మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావును కడపలో తన కార్యాలయంలో వారు కలిసి వినతి పత్రమిచ్చారు. వైసిపి జిల్లా కార్యదర్శి పివి రాఘవరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి, వైసిపి మైదుకూరు నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు జి.నాగిరెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో పంట నష్టపరిహారం మంజూరైనా వందమందికిపైగా ఖాతా వివరాలు సరిగా లేవనే కారణంతో పరిహారం అందలేదన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో యూరియా కొరత తీవ్రంగా ఉందన్నారు. యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు వ్యవసాయాధికారి స్పందిస్తూ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు పేర్కొన్నారు. పంట నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు యూరియా అందుబాటులోకి తెచ్చేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచులు భూమన సుబ్బారెడ్డి, రెడ్యం రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారమే ధ్యేయం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారమే ధ్యేయమని తహశీల్దార్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని రావులకొలను గ్రామంలో మంగళవారం ఆయన విలేజ్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల నుంచి పలు అర్జీలు స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ విలేజ్ విజిట్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి రాజా కుళాయి రెడ్డి, గ్రామ సర్వేయర్ మధు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

టిప్పర్‌కు నిప్పు.. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండలంలోని చిన్నదండ్లూరు గ్రామంలో విద్యుత్ తీగలు తగిలి టిప్పర్ పూర్తిగా కాలిపోయింది. డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. రోడ్డు పనులు జరుగుతున్న క్రమంలో రోడ్డుపై మట్టిని వేసేందుకు టిప్పర్ వచ్చి, లిఫ్ట్ ఎత్తి ముందుకు వస్తున్న క్రమంలో పైన ఉన్న విద్యుత్ తీగలను డ్రైవర్ గమనించలేదు. విద్యుత్ తీగలు తగిలి టిప్పర్ పూర్తిగా కాలిపోయింది. ఫైర్ ఇంజన్ మంటలను అదుపు చేసింది. 108లో డ్రైవర్‌ను ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు విచారిస్తున్నట్లు ఎస్ఐ తిమోతి తెలిపారు.



చిలమకూరు హైస్కూల్లో సమస్యల తిష్ట

గదుల కొరత, తాగునీటి సమస్య, అధ్వానంగా క్రీడా మైదానం, ఇబ్బందుల్లో విద్యార్థులు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండలంలోని చిలమకూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో తరగతి గదుల కొరత వేధిస్తోంది. విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. మూడవ తరగతి విద్యార్థులు రేకుల షెడ్‌లో చదువుకుంటున్నారు. ఇంటర్ విద్యార్థులకు వరండాలో విద్యాబోధన సాగుతోంది. గత ప్రభుత్వంలో నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో తరగతి గదుల నిర్మాణం చేపట్టారు. నిర్మాణ పనులు చివరి దశలో, పూతల దశలో ఆగిపోయాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మనబడి-మన భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను ప్రారంభించనుంది. పనులు త్వరగా ప్రారంభమై పూర్తి అయితే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుంది. గత ప్రభుత్వంలో బాలికలకు ఇంటర్ జూనియర్ కళాశాలను ఈ పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఇంటర్‌లో సివిక్స్, ఎంపీసీ గ్రూపులు ఉన్నాయి. 27 మంది విద్యార్థులు ఇంటర్ చదువుకుంటున్నారు. ఇంటర్‌లో బాలికలతోపాటు బాలురకు కూడా అవకాశం కల్పించి కో- ఎడ్యుకేషన్ పెట్టడంతోపాటు ఇంటర్ గ్రూపులు పెంచాలని స్థానికులు కోరుతున్నారు. 350 మంది విద్యార్థులు హైస్కూల్లో చదువుతున్నారు. గత జూన్‌లో ప్రధానోపాధ్యాయుడు ఉద్యోగ విరమణ చేశారు. ఇన్‌ఛార్జిగా హిందీ ఉపాధ్యాయులు మహమ్మద్ నాసిర్‌కు బాధ్యతలు అప్పగించారు. క్రీడామైదానం అధ్వానంగా ఉంది. వర్షం వస్తే స్కూలు ప్రాంగణమంతా మోకాలు లోతు నీళ్లు ఉంటున్నాయి. పిచ్చిమొక్కలు మొలిచాయని తీవ్ర అసౌకర్యంగా ఉందని విద్యార్థులు వాపోతున్నారు. ఆటలు ఆడేందుకు స్థలం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


అసంపూర్తిగా ఉన్న గదుల నిర్మాణం

స్కూల్‌లో వాటర్ ప్లాంట్ చెడిపోయింది. మరమ్మతులు చేయించాల్సి ఉంది.

వందశాతం ఉత్తీర్ణతకు కృషి

హైస్కూల్లో క్రీడా మైదానం అధ్వానంగా ఉంది. తగ్గుగా ఉంది. ఎత్తులేపి శుభ్రం చేయించాల్సి ఉంది. గతేడాది పదవ తరగతిలో 80మందికిగానూ 52 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది వందశాతం ఉత్తీర్ణతకు కృషి చేస్తున్నాం. తాగునీటిని విద్యార్థులు దగ్గరలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ వద్దకెళ్లి తెచ్చుకుంటున్నారు.

- మహ్మద్ నాసిర్, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు

అభివృద్ధిలో సామాజిక భాగస్వామ్యం అవసరం


మాట్లాడుతున్న ఎంఇఒ రవిశంకర్

ప్రజాశక్తి - చాపాడు

అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి సామాజిక భాగస్వామ్యం అవసరమని ఎంఇఒ రవిశంకర్ తెలిపారు. రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు సాల్ట్ పథకంలో భాగంగా 120 రోజుల సర్టిఫికెట్ కోర్సును మంగళవారం లక్ష్మీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ బాల్య సంరక్షణ, విద్య పాలసీలు, పిల్లల మెదడును అభివృద్ధిని చేసే అంశాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కార్యకర్తలు ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను చేర్పించడంలో కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ వంశీకృష్ణ, ఆర్పీలు ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, రిజ్వాన్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాజ్యలక్ష్మి, శుభరత్నమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముద్దనూరు : అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అక్షర జ్ఞానం, భాషా నైపుణ్యం పెంపొందించాలని ఎంఇఒలు శివప్రసాద్, నాగేశ్వర నాయక్ సూచించారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎంఇఒల ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి కార్యక్రమం ద్వారా 6 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడిఒ అలవలపాటి ముకుందరెడ్డి ముఖ్య అతిథిగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సిడిపిఒ ముంతాజ్ బేగం, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, డిఆర్పీలు ప్రభాకర్‌రెడ్డి, విజయ్‌కుమార్, మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.


మృతి చెందిన జీవాన్ని చూపిస్తున్న బాధితుడు వెంకట సుధాకర్

వీధి కుక్కల దాడిలో నాలుగు జీవాలు మృతి

- రూ.50 వేలు నష్టమని బాధితుడి ఆవేదన

ప్రజాశక్తి - వేంపల్లె

వీధి కుక్క లు దాడిలో నాలుగు జీవాలు మృతి చెందిన ఘటన మంగళవారం వేంపల్లెలో చోటు చేసుకొంది. కడప రోడ్డులో నివాసం ఉంటున్న వెంకట సుధాకర్ అనే వ్యక్తి కుటుంబ ఆర్థిక అవసరాల కోసం మేకలను సాకుతున్నాడు. మంగళవారం తెల్లవారుజామున ఇంటి వద్ద ఉన్న మేకలపై వీధి కుక్కలు దాడి చేసి గొంతు కొరకడంతో అవి మృతి చెందినట్లు బాధితుడు తెలిపాడు. దాదాపు రూ.50వేలు నష్టపోయాయని వాపోయాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని వెంకట సుధాకర్ వేడుకుంటున్నాడు. వేంపల్లెలో వీధి కుక్కలు లేకుండా అధికారులు చర్యలు తీసుకొవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బిసి రుణాలు అందాలంటే లంచం ఇవ్వాల్సిందే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

బిసి రుణాలు అందాలంటే స్థానిక నాయకులకు సగం లంచం ఇవ్వాల్సిందేనని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి ఆరోపించారు. స్థానికంగా తన నివాసంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బుధవారం బిసి రుణాల మంజూరుకు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆయన పేర్కొన్నారు. ప్రొద్దుటూరు రూరల్, అర్బన్, రాజుపాలెం మండలంలో 3లక్షలు జనాభా ఉందన్నారు. ఇక్కడి నుండి 3వేల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, వారిలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం 300 మందికి మాత్రమే రుణాలు మంజూరు చేసిందన్నారు. ఇందులో రూ.లక్ష సబ్సిడీ పోనూ రూ.లక్ష చెల్లించాల్సి వస్తుందన్నారు. ఎమ్మెల్యే వరద రాజులరెడ్డి కార్యాలయం నుండి వచ్చే జాబితా మేరకు రుణాలు మంజూరు అవుతాయన్నారు. 60వేల మంది చేనేతలున్న నియోజకవర్గంలో కేవలం 40 మందికి, 30వేల మంది ఉన్న యాదవులకు కేవలం 20రుణాలు, ఆర్యవైశ్యులకైతే కేవలం 2, బ్రాహ్మణులకు కేవలం ఒకటి మాత్రమే మంజూరు అవుతున్నాయన్నారు. తమ హయాంలో రూ.2లక్షల 72వేల కోట్లు ఎలాంటి దళారి వ్యవస్థ లేకుండా కేవలం పేదరికమే ప్రామాణికంగా ఆర్థిక సహాయం అందించామన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలంలో జరిగే ఇంటర్వ్యూలు తూతూ మంత్రపు ఇంటర్వ్యూలే అని రాచమల్లు ఎద్దేవా చేశారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మిదేవి, ఎంపిపి శేఖర్‌యాదవ్ పాల్గొన్నారు.

నది ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోండి

వేంపల్లె : ఎద్దుల కొండ ఆలయం సమీపంలో ఉన్న పాపాగ్ని నది ఆక్రమణకు గురి కాకుండా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ ఎద్దుల కొండ్రాయుడు, టిడిపి నేత పివి రమణ కోరారు. మంగళవారం సాయంత్రం పాపాగ్ని నదిలో కబ్జాకు గురై సాగులో ఉన్న భూములను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఎద్దులకొండ అనేది చాలా పవిత్రమైన ఆలయమన్నారు. ఆలయం వద్ద బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామన్నారు. అలాంటి స్థలాన్ని ఆక్రమించడంతోపాటు కంచె వేసి భూములను తయారు చేశారని ఆరోపించారు. పాపాగ్ని నదిలో ఉన్న రాజు కాలువ పూడ్చం, మట్టిని తోలి భూములను సాగు చేస్తున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో నది ఆక్రమణకు గురి అవుతున్నట్లు తెలిపారు. పట్టా భూములకే వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు అధికారులు ఇవ్వడం లేదన్నారు. అలాంటిది వందల ఎకరాలు సాగు చేసిన భూములకు అధికారులు విద్యుత్ కనెక్షన్లుతోపాటు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నదిలో ఆక్రమణకు గురి అయిన భూములను రెవెన్యూ అధికారులు తొలగించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నేతలు అలిరెడ్డిపల్లె బాలకృష్ణారెడ్డి, గోగుల మారుతి పాల్గొన్నారు.

ఉచిత నేత్ర శిబిరానికి అపూర్వ స్పందన

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలోని డాక్టర్ ఎస్ఎఫ్ బాషా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి రోగుల నుండి అపూర్వ స్పందన లభించింది. మంగళవారం ప్రొద్దుటూరుకు చెందిన అభిలాష్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎఫ్ బాషా ఆసుపత్రిలో కంటి పరీక్షలు చేసేందుకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మండలంలోని ఆయా ప్రాంతాల వారు కంటి సమస్య పరీక్షలు చేయించుకున్నారు. ఎస్ఎఫ్ బాషా ఆసుపత్రి సిబ్బంది ఉచితంగా రక్త పరీక్షలు చేశారు. అభిలాష్ నేత్ర వైద్యశాల డాక్టర్లు గురుమూర్తి, గురు అభిలాష్ కంటి పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కంటి అపరేషన్లు కూడా ఉచితంగానే చేయనున్నట్లు తెలిపారు. దాదాపు 200 మందికి కంటి పరీక్షలు చేయగా 30 మందికి అపరేషన్లు చేసేందుకు రేపర్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అభిలాష్ నేత్ర వైద్యశాల, బాషా ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.


కంటి పరీక్షలు చేస్తున్న వైద్యుడు గురు అభిలాష్


భూపేష్‌కు సమస్యలను వివరిస్తున్న ప్రజలు

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

నియోజకవర్గంలోని ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన గ్రీవెన్స్‌సెల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల ప్రజలు వారి సమస్యలను విన్నవించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య

వినతులకు త్వరగా పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రజల నుంచి వచ్చే వినతుల పట్ల స్పందించి త్వరగా వాటికి పరిష్కారం చూపాలని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చల పుల్లయ్య సూచించారు. మండల పరిధిలోని గోపవరం గ్రామ సచివాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అధికారి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం గ్రామ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ సిబ్బందితో మాట్లాడి, ప్రభుత్వం ద్వారా పిల్లలకు అందించే పౌష్టికాహారాలు ఎలా అందుతున్నాయో పిల్లలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మణ్, సుబ్బారావు పాల్గొన్నారు.


వైద్యులను సన్మానిస్తున్న ఆరోగ్య సిబ్బంది

బదిలీపై వెళుతున్న వైద్యులకు ఘన సన్మానం

ప్రజాశక్తి - వేంపల్లె

మండలంలోని తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న వైద్యులు స్వాతిసాయి, నిజాముద్దీన్ బదిలీ కావడంతో వారిని మంగళవారం సిబ్బంది ఘనంగా సన్మానించారు. డాక్టర్ స్వాతిసాయి కర్నూలు మెడికల్ కళాశాలలో ఎండి జనరల్ మెడిసిన్‌గా చేరారు. మరో డాక్టర్ నిజాముద్దీన్ సిద్దార్థ మెడికల్ కళాశాలలో (ఫైథాలజీ) ఎండీగా చేరారు. సన్మాన సందర్భంగా సిబ్బంది పాత జ్ఞాపకాలతో కొనియాడారు. కార్యక్రమంలో హైల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఉన్నిసా బేగం, పులివెందుల డివిజన్ మెడికల్ ఆఫీసర్స్ శివప్రసాద్, మొహమ్మద్, శరణ్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీలను వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి - చాపాడు

గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల దృష్టికి వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని తహశీల్దార్ రమాకుమారి సిబ్బందికి సూచించారు. మండల పరిధిలోని సోమాపురం సచివాలయంలో మంగళవారం ఆమె రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గత నెలలో నిర్వహించిన గ్రామ సభలకు వచ్చిన అర్జీలకు పరిష్కారం చూపుతున్నామన్నారు. సభ దృష్టికి 29 అర్జీలు రాగా, 18కి పరిష్కారం చూపామన్నారు. మిగిలిన వాటని త్వరలో పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. నేషనల్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలో భూములు కోల్పోయి నష్టపరిహారం అందని రైతుల వివరాలను ఉన్నతాధికారులకు పంపామన్నారు. త్వరలోనే వారికి న్యాయం జరుగుతుందన్నారు. ఆర్ఐ శివశంకర్‌రెడ్డి, విఆర్ఒ సుబ్బన్న, రైతులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న తహశీల్దార్ రమాకుమారి

స్కూల్ పిల్లలకు ఆట వస్తువులు వితరణ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

మండలములోని కనుమ కింద కొట్టాల గ్రామంలోని ఎంపిపి స్కూల్‌లో మంగళవారం యురే నియం ప్రాజెక్ట్ ఎస్ఎంఎస్ఎల్ కంపెనీ తరపున ఖలీల్ సౌదాగర్, చీఫ్ విజిలెన్సు ఆఫీసర్, సురేష్ బాబు డీజీఎం హెచ్ఆర్, రామకృష్ణ ఎస్సార్ మేనేజర్, పవన్ రెడ్డి అసిస్టెంట్ మేనేజర్, సింగం సురేష్ రెడ్డి కో-ఆర్డినేటర్లు పిల్లలకు వివిధ ఆట వస్తువులను ప్రధానోపాధ్యాయుడ మల్లికార్జున సమక్షంలో అందజేశారు. క్రీడలు పిల్లల జీవితాల్లో ప్రధాన పాత్ర పోషిస్తాయని దాతలు పేర్కొన్నారు. క్రీడలు మానసికంగా, శారీరకంగా ఎది గేందుకు దోహదపడతాయన్నారు. చదువులో కూడా ఎంతో చురుకుగా ఉంటారని ఖలీల్ సౌదాగర్ తెలిపారు. తల్లితండ్రులు పిల్లలను చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రోత్సహించాలని ఆయన సూచించారు.


ఆట వస్తువులు అందిస్తున్న యుసిఐఎల్ ప్రాజెక్ట్ అధికారులు